


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 157 | గురువారం 17 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 157 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 THURSDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


## ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ తో చర్చ
- కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం విజ్ఞప్తి:సానుకూలంగా స్పందించిన నిర్మలా!



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం నాడు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి అంశాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన ఆర్థిక నష్టాలను 16వ ఆర్థిక సంఘం దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మరింత మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో రాయలసీమ ప్రాంతాన్ని కరవు నుంచి కాపాడేందుకు కేంద్రం మద్దతు అందించాలని కూడా చంద్రబాబు కోరినట్టు సమాచారం. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించినట్లు తెలుస్తోంది.

## మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు: మంత్రి లోకేశ్



అమరావతి: మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఈ రోజు ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి**

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్మాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించాలని సూచించారు. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరు శాతం వీధిలైట్లపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంల సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది: ఏపీ మంత్రి నిమ్మల




న్యూఢిల్లీ : ఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న జల వివాదాలపై చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ సమావేశం అనంతరం రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి పాల్గొన్న ఈ భేటీని ఇరు రాష్ట్రాల సంబంధాల్లో ఒక కీలక ఘట్టంగా అభివర్ణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు కొనసాగాయని తెలిపారు. కృష్ణా నది నిర్వహణ బోర్డు అమరావతిలో, గోదావరి నది నిర్వహణ బోర్డు హైదరాబాద్‌లోనే కొనసాగాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సమర్పించిన ప్రతిపాదనల్లోని సాంకేతిక అంశాలపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జల సమస్యల పరిష్కారానికి ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు. ఇరు రాష్ట్రాల రైతులకు, ప్రజలకు లబ్ధి చేకూర్చే ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. ఇక, బనకచర్ల ప్రాజెక్టుపై సోమవారం లోపు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

## ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటున్నాం: అనిత

అమరావతి: వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని మండిపడ్డారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలను, రౌడీషీటర్లను జగన్ పరామర్శిస్తున్నారని చెప్పారు. జగన్ పర్యటనల్లో ఒకసారి తలకాయను, మరోసారి మామిడికాయలను తొక్కించారని అన్నారు. రప్పా రప్పా నరుకుతామని అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు.


## జమ్మూకశ్మీర్ అంశంపై మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ



న్యూఢిల్లీ : ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.

## క్షమించవద్దు, ఇది నేరం

### కేరళ నర్సు చేతిలో హత్యకు గురైన యెమెన్ వ్యక్తి సోదరుడు



న్యూఢిల్లీ : 2017లో కేరళ నర్సు నిమిష ప్రియ చేతిలో హత్యకు గురైన యజమాని తలాల్ అబ్దో మెహదీ సోదరుడు అబ్దేల్‌ఫట్టా మెహదీ, ఈ నేరానికి క్షమాపణ ఉండదని నొక్కి చెప్పారు. నిమిష ప్రియను ఉరితీయాలని ఆయన అన్నారు. దోషిగా తేలిన నిమిషను భారతీయ మీడియా బాధితురాలిగా చిత్రీకరించడం పట్ల తన కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అబ్దేల్‌ఫట్టా పేర్కొన్నారు.కాగా, నిమిష ప్రియకు బుధవారం ఉరిశిక్ష అమలు చేయాల్సి ఉంది. కానీ బహుముఖ చర్చల కారణంగా ఆమె ఉరిశిక్షను నిలిపివేశారు. సౌదీ అరేబియాలోని ఏజెన్సీలతో పాటు భారత ప్రభుత్వం పూర్తి మద్దతు, యెమెన్‌లోని షూరా కౌన్సిల్‌లోని ఒక స్నేహితుడిని మధ్యవర్తిత్వం కోసం సంప్రదించిన గ్రాండ్ ముఫ్తీ అబూబకర్ ముస్లియార్ మతపరమైన జోక్యం ఫలితంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉరిశిక్షను వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదిలాఉంటే... నిమిష ప్రియను క్షమించగలిగేది మృతుడి కుటుంబమే. అయితే, ఆయన కుటుంబంలో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో అధికారులతో పాటు, చర్చలలో పాల్గొన్న మతపరమైన వ్యక్తులు ఈ సమస్యను పరిష్కరించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అటు, కేరళ బిలియనీర్ ఎంఏ యూసుఫ్ అలీ కూడా ఈ విషయంలో అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

### చంద్రబాబు మూడ్‌ను బట్టే జడ్ ప్లస్ భద్రత..!

## జగన్ సంచలన ఆరోపణ...!



అమరావతి: ఏపీలో ఏకైక విపక్ష పార్టీ అధినేతగా ఉన్న తనకు సీఎం చంద్రబాబు కల్పిస్తున్న భద్రతపై వైఎస్ జగన్ ఇవాళ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తాను చేస్తున్న పర్యటనల్లో కొన్ని సార్లు జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నారని, మరికొన్ని సార్లు వదలేస్తున్నారని జగన్ ఆరోపించారు. తాజాగా సత్తెనపల్లి, పొదిలి సహా తన పర్యటనల్లో చోటు చేసుకున్న పరిణామాలపై జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు మూడ్ ను బట్టే తనకు జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నారన్నారు.తన పర్యటనలు ముగిశాక చంద్రబాబు పోలీసుల్ని పిలిపించుకుని తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. మిర్చి ధరలు పడిపోతే ఫిబ్రవరిలో గుంటూరు మిర్చియార్డ్ కు వెళ్లానని, అదేమైనా తప్పా అని అడిగారు. అలా వెళ్లినందుకు పోలీసులు సహకరించొద్దని జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న తనకు భద్రత ఉపసంహరించుకున్నారన్నారు. చంద్రబాబుకు మూడ్ వచ్చినప్పుడు తనకు భద్రత ఇస్తారని, లేకపోతే ఉపసంహరించుకుంటున్నారని విమర్శించారు.రైతుల్ని మిర్చియార్డులో పరామర్శించినందుకు తనపైనే తిరిగి కేసులు పెట్టారని జగన్ విమర్శించారు. ఏప్రిల్ 8న సత్యసాయి జిల్లా రామగిరిలో స్థానిక ఎమ్మెల్యే చేతిలో హత్యకు గురైన వైసీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెటళ్లానని, హెలిప్యాడ్ వద్ద సరైన భద్రత ఇవ్వలేదన్నారు. జనం తాకిడితో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిందని, తిరిగి తనపైనే తప్పుడు ప్రచారం చేశారని, పైలట్లపైనా రెడ్ బుక్ రాజ్యాంగం ప్రయోగించి విచారణ పేరుతో వేధించారన్నారు. రామగిరిలో తన పర్యటన తర్వాత వైసీపీ ఇన్ చార్జ్ తోపుదుర్తి ప్రకాష్ మీదా కేసులు పెట్టారన్నారు. తమ వాళ్లను టీడీపీ వాళ్లు చంపినా తాను వెళ్లి పరామర్శించకూడదంటున్నారన్నారు. ఇది ధర్మమేనా అని ప్రశ్నించారు.జూన్ లో ప్రకాశం జిల్లా పొదిలిలో పొగాకు రైతులకు సంఘీభావంగా తాను పర్యటించానని, 40-50 వేల మంది ఈ కార్యక్రమానికి వచ్చారన్నారు. చంద్రబాబు 40 మందితో వీళ్లపై రాళ్లు వేయించి టాపిక్ డైవర్ట్ చేసేందుకు ప్రయత్నించారన్నారు. అక్కడ రైతులు సంయమనంతో వ్యవహరించారన్నారు. వాళ్లు ఈ 40-50 మందిపై పడితే బతికే వారా అని అడిగారు. అయినా తమపై మూడు కేసులు పెట్టారన్నారు. 15 మంది రైతుల్ని అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు.ఆ తర్వాత పల్నాడు జిల్లా సత్తెనపల్లి వెళ్తే చంద్రబాబుపై వ్యతిరేకతతో వేల మంది వచ్చారన్నారు. చంద్రబాబు కార్యక్రమాలకు జనం వెళ్లకపోతే ఆ తప్పెవరిది అన్నారు. తన కార్యక్రమాలకు జనం వస్తే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. తన కార్యక్రమాలకు జనం రాకుండా సత్తెనపల్లిలో హౌస్ అరెటస్టులు, లాఠీ చార్జ్ లు చేస్తున్నారన్నారు. తన పర్యటనకు పోలీసులు భద్రత కల్పించలేదని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా చూసుకునేందుకు ప్రయత్నించారన్నారు. ఈ పర్యటన తర్వాత ఐదు కేసులు పెట్టారని, సినిమా డైలాగులు పోస్టర్లుగా పెట్టినందుకు ఇద్దరిని జైలుకు పంపారన్నారు. మీకు ఆ డైలాగులు నచ్చకపోతే సెన్సార్ బోర్డుకు చెప్పి సినిమాల్లో వాటిని తీయించేయాలన్నారు. సినిమాల్లో పాటలు, డైలాగ్స్ పోస్టర్లు పెట్టినా, మాట్లాడినా తప్పేనా అని అడిగారు.ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయకుండా సినిమా డైలాగ్స్ చెప్పిన వాళ్లను, పోస్టర్లు ప్రదర్శించిన వారిని రిమాండ్లకు పంపుతారా అని ప్రశ్నించారు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఇది ఉందన్నారు. పోలీసు వేధింపుల వల్ల చనిపోయిన ఉప సర్పంచ్ ను బెట్టింగ్ కేసు పెట్టారన్నారు. చంద్రబాబు మానవత్వం మర్చి ఈ మాటలన్నీ మాట్లాడుతున్నారన్నారు. ధరల్లేక మామిడి రైతులు కష్టాలు పడుతుంటే జూలైలో తాను బంగారుపాళ్యం వెళ్లానని తెలిపారు. ఎంతమంది రైతులకు కేజీకి 12 రూపాయలు వచ్చాయని జగన్ ప్రశ్నించారు. కర్నాటకలో 16 రూపాయలు ఇస్తుంటే 12 రూపాయలు ఇస్తామంటున్నారని, అదీ కొంతమందికే అన్నారు.బంగారుపాళ్యం పర్యటనలో 2 వేల మందికి నోటీసులు ఇచ్చారని జగన్ ఆరోపించారు. 2 వేల మంది పోలీసులు చెక్ పోస్టులు పెట్టి ఆపేందుకు ప్రయత్నించారన్నారు. వీళ్లంతా తన సెక్యూరిటీ కోసం కాదని, తన ప్రోగ్రాంకు ఎవరూ రాకుండా చూసుకునేందుకు, రైతుల్ని, ప్రజల్ని నిర్బంధించేందుకే అన్నారు. చివరికి పెట్రోల్ బంకులకూ నోటీసులు ఇచ్చారన్నారు. అయినా కడుపు మండిన రైతులు వేలాదిగా తరలివచ్చారన్నారు. మామిడి పళ్లను రోడ్లపైకి పారబోశారన్నారు. అక్కడికి వెళ్లినందుకు ఐదు కేసులు పెట్టి 20 మందిని అరెస్టు చేసారన్నారు. రాష్ట్రంలో అన్యాయం జరిగిందని రోడ్డెక్కే పరిస్థితి ఎవరికీ ఉండకూడదని చంద్రబాబు అణచివేతకు పాల్పడుతున్నారన్నారు.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNLISAM

# అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటు: ఎస్పీ తుషార్ డూడి

## ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపండి - పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 : అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఏమ్. సంపూర్ణ రావు ఇటీవల ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ. 42 లక్షల భీమా చెక్కును జిల్లా ఎస్పీ మృతుని సతీమణి శ్రీమతి మార్తమ్మ గారికి బుధవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు పృథ్విరాజ్, కుమార్తె మౌనిక చదువుల గురించి ఆరా తీశారు. కుటుంబానికి అందవలసిన బెనిఫిట్లు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఇతర ప్రభుత్వ, పోలీస్ శాఖ నుండి మంజూరయ్యే ఇతర బెనిఫిట్లు వీలైనంత త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంపూర్ణ రావు 1991లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, వివిధ పదోన్నతులు పొంది చివరిగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఆయన అకాల మరణం పోలీస్ శాఖకు తీరనిలోటని, ఆయన సేవలు ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ద్విచక్ర వాహనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలన్నారు. ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ భీమా నగదు చీరాల మండలంలోని గవినివారిపాలెం శాఖ యూనియన్ బ్యాంకులోని పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ విజయసారది పర్యవేక్షణలో వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్ సంబంధిత బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలతో సమన్వయం చేసి, భీమా నగదు వేగంగా బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయసారది, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్, మృతుని సోదరుడు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలతో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు

## రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 : ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదని సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజధాని అమరావతి నుండి బుధవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్టు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ మాసం నాటికి ప్రభుత్వ భూములు అన్ని రీసెర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, రెవెన్యూ సమస్యల వలన ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధికారులకు తెలిపారు. సర్వే శాఖ మరియు తహసీల్దారులు ఆధార్ వెరిఫికేషన్ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 20వేల ఆధార వెరిఫికేషన్ పెండింగ్ ఉందని, మొత్తం మీద రాష్ట్రంలో 5 లక్షల 51 వేల ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మండల తహసీల్దారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు మరియు తహసిల్దారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల వారీగా ఆధార్ సీడింగ్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆధార్ పెండింగ్ లను పరిష్కరించాలన్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్లు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరణాలకు సంబంధించిన నివేదికపై విఆర్వోలు తనిఖీ చేసి వాటిని పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంకు అర్హత ఉండి జాయింట్ ఎల్ పి ఎం వలన అనర్హులుగా ఉన్నాయెడల వాటిని ప్రత్యేకంగా హాజరై పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంలో రెవెన్యూ మరియు సర్వే శాఖ వలన అనర్హులైనారని రాకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజు తహసిల్దార్లను కలిసి సమస్యలను తెలుసుకొని ప్రతిరోజు ఆన్ లైన్ డేటా ఆధారంగా మండల స్థాయి, గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో రీ సర్వే పూర్తి చేయాలన్నారు. రీ సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వీలైనంతవరకు భూముల మ్యూటేషన్ లో నిజమైన భూ యజమాని పేరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ, కాలనీలోనూ ప్రభుత్వ భూములను గమనించి ఆ గ్రామాలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల వ్యవసాయ కళాశాల 80 వ వ్యవస్థాపక దినోత్సవం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 :ఎనిమిది దశాబ్దాలుగా విద్యారంగంలో నూ, వ్యవసా య రంగంలో నూ విశేష సేవలు అందిస్తున్న బాపట్ల వ్యవసాయ కళాశాల ఆదర్శనీ యమైన పాత్ర ను నిర్వహిస్తు ఒదని నకాసా క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజి ంగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాగర్లమూ డి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం బాపట్ల వ్యవసా య కళాశాల 80 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అగ్రి దీక్ష హాలులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాల ఉభయ రాష్ట్రాలలో అనేక ఇతర వ్యవసాయ కళాశాలల ఆవిర్భావానికి స్ఫూర్తిదాయకమైందని అన్నారు. ఇక్కడ వ్యవసాయ విద్యార్థులకు బోధనా సిబ్బంది నేర్పించే నైపుణ్యాల ప్రభావమే ఇందుకు దోహద పడిందన్నారు.పట్టభద్రులైన అనంతరం కేవలం ఉద్యోగ సమపార్థమే దృష్టిగా భావించకుండా పలు వ్యవసాయ పరిశ్రమలను స్థాపించే దిశగా పట్టభద్రులు కృషి చేయాలని తద్వారా వ్యవసాయ ఉద్యోగతను కల్పించేందుకు మరియు సరికొత్త వ్యవసాయ సాంకేతిక ఆవిష్కరణలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు బాపట్ల వ్యవసాయ కళాశాల లోనే బీజం పడిందని, దేశ దేశాలలో తమ వ్యవసాయ సాంకేతిక ప్రతిభను చాటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞులుగా ఇక్కడి విద్యార్థులు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెనెటిక్స్ మరియు ప్లాంట్ బ్రీడింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.తుషారకు ఉత్తమ పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు బంగారు పతకాన్ని బహూకరించారు. డాక్టర్ బాలినేని వెంకటేశ్వర్లు మరియు బాలినేని స్వరూప రాణి వెండి పతకాన్ని డి. మంజుష కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ అసోసియేట్ డీన్లను ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ విద్యార్థులు, పీ.హెచ్.డి మరియు పీజీ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీరాల పట్టు చీరలకు జాతీయ స్థాయి అవార్డు జిల్లా కే గర్వకారణం....

## జాతీయస్థాయి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి ఘన సన్మానం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 : ఒక జిల్లా-ఒక ఉత్పత్తి" పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవార్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. శాలువలు కప్పి, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక బీచ్, వాడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టు చీరల ప్రదర్శన, అమ్మకాలు జరపాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా సంబంధిత నాలుగు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటుచేసి, వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టు చీరల ఉత్పత్తి విస్తృతం కావాలని, చేనేత కుటుంబాల్లోని నిరుద్యోగులు ఆసక్తిగా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి ధరలు రావాలి, చేనేత వృత్తి లాభదాయకంగా మారాలి, చేనేతలకు మరింత ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు బాటలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 : బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం ఈనెల 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 కార్యక్రమం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఈనెల 14 నుంచి 17 తేదీ వరకు శిక్షణలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. శిక్షణలు ముగియగానే సర్వే ప్రారంభించాలన్నారు. ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే గాకుండా, సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలన్నారు. ఆ కుటుంబాలలోని యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యత మార్గదర్శిలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగమేళాలు, కెరియర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధరించడానికి 523 అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శిలను తొలగించాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శిల అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలని పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ చెప్పారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. మార్గదర్శిలు దత్తత తీసుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు బంగారు కుటుంబాలకు సమాచారం అందిస్తామన్నారు. మార్గదర్శిల నుంచి సహాయం అందిన వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కె.పి.ఐ.సి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ టి ఎఫ్ ఆర్ 1.54 శాతం ఉండగా, పెరుగుదల సాధారణ స్థాయికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేంరాజు, డియర్ శ్రీనివాసరావు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు సహాయం అందించటం సంతోష దాయకం: తాండ్ర సాంబశివరావు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 16 : సమాజ సేవలలో భాగంగా మాజీ సైనికులు అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందించటం సంతోష దాయకమని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. జిల్లాలోని కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం గ్రామంలో అగ్నికి ఆహుతి కావటంతో సర్వం కోల్పోయిన సమ్మెట శ్రీనివాసరెడ్డి ని కలిసి పరామర్శి0చి ఆ కుటుంబానికి 12,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ అగ్ని ప్రమాద0లో సర్వం కోల్పోయిన సమ్మెట శ్రీనివాసరెడ్డి కుటుంభాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందిని, వీలైనంత ఎక్కువ మంది శ్రీనివాసరెడ్డి కుటుంభానికి సహాయం అందించి ఆదుకోవలసినదిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రములో కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర అసోసియేషన్ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి పాల్గొన్నారు.

# గొట్టిపాటి, అచ్చెన్నచేతుల మీదుగా పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం...

- రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు





రాయల్ జర్నలిజం(అద్దంకి) జూలై 16 : పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును ఇరువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెటింగ్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు. "రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్ లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది." అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ.33,000 కోట్లు వెచ్చిస్తోందని స్పష్టం చేశారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్నికూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ.15,000 తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడుతో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లూ పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయ్యిందని విమర్శించారు. వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేసినట్లు విమర్శించారు. జగన్ రెడ్డి మాటలు విని వైసీపీ కార్యకర్తలు బెట్టింగుల్లో ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. వారి పరామర్శ కోసం జగన్ రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారని



తెలిపారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న గొట్టిపాటి... కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో మేజర్లకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

**జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు...**

జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. సంతమాగులూరు పొగాకు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ హయాంలో తనను, చంద్రబాబు నాయుడుని కక్ష కట్టి మానసికంగా హింసించి జైలుపాలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం తయారు చేసింది, అమ్మింది కూడా జగనే అన్నారు. మద్యం కుంభకోణం ద్వారా రూ.32 వేల కోట్లు దోచుకున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అధిక దిగుబడి పంటల విషయంలో అన్నదాతలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. పొగాకు అధిక దిగుబడి, బర్లీ పొగాకు విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన దృష్టికి తీసుకు రాగానే సీఎం చంద్రబాబుకు చెప్పానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పొగాకు కొనుగోళ్లకు రూ.270 కోట్లు విడుదల చేశారన్నారు. అదే విధంగా కోకో పంటకు అదనంగా రూ.50, మామిడి పంటకు అదనంగా రూ.4 ఇచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా వారిని ఆదుకుని.. పంట కొనుగోలుకు ఉన్న ఇబ్బందులను తొలగించామన్నారు. అదే విధంగా మంత్రి గొట్టిపాటి తన దృష్టికి తీసుకువచ్చిన గోడౌన్లు, మిర్చి యార్డ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు ఏఎంసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజలు సుభిక్షం : శాసనసభ్యులు వనమాడి కొండబాబు




కాకినాడజూలై 16 :కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 46 డివిజన్, సాయంత్రం 30 వ డివిజన్ నందు పర్యటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలే తెలియజేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, పిన్నమరెడ్డి బుజ్జి, ఆమన్ జైన్, దంగేటి సతీష్, పంది లక్ష్మి, కొండపాణి సాయి భరత్, వెత్స మురళి, తోట శ్రీనివాసరావు, పాబోలు పున్నయ్య, చిన్న గంధం సురేష్, గోకవాడ రామకృష్ణ, కోరుపూడి సుబ్రహ్మణ్యం, తలారి వెంకటలక్ష్మి, అద్దేపల్లి గంగరాజు, కొల్లి అపరంజి, పెద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, మనోరమ, కానమూరు వైకుంఠ రావు, వంకా కృష్ణ, కొండ, వేణు, సతీష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు మాధ్యమంలో పరీక్షలు అనుమతించాలి :సుబ్బరాజు

కాకినాడ జూలై 16 : రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఇంగ్లీషులోనే వ్రాయాలని, తెలుగులో వ్రాయడానికి అనుమతించబోమని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకులు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించి తెలుగులో పరీక్షలు రాయడానికి అనుమతి కొనసాగించాలని జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షులు పి. సుబ్బరాజు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో తెలుగు మాధ్యమాన్ని రద్దుచేసి తెలుగు రాష్ట్రంలో తెలుగులో చదువుకునే అవకాశం లేకుండా చేసిందని, తెలుగువారి ఆత్మాభిమానం నినాదంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ పొరపాటును సరిదిద్ది ఇంగ్లీషుతో పాటు తెలుగు మాధ్యమంలో కూడా చదువుకునే అవకాశం పునరుద్ధరిస్తుందని అందరూ ఆశించారు. దీనికి విరుద్ధంగా కనీసం తెలుగులో పరీక్షలు రాసే అవకాశం కూడా రద్దు చేయడం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గత ప్రభుత్వం తెలుగు మాధ్యమం రద్దు చేసినా తెలుగు, ఇంగ్లీషు రెండు భాషలలో పాఠ్యపుస్తకాలు ముద్రించి తెలుగులో చదువుకుని, తెలుగులో పరీక్షలు వ్రాసే వెసులుబాటు కల్పించిందని తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ వెసులుబాటును రద్దు చేయడం ప్రజా వ్యతిరేక అనాలోచిత చర్యని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల పాఠశాలలలో తెలుగు పూర్తిగా కనుమరుగవుతుందని, విద్యార్థులు కేవలం బట్టీ చదువుల మీదనే ఆధారపడతారని, ఇప్పటికే దారుణంగా దిగజారిన అభ్యసన స్థాయిలు మరింత పతనమవుతాయని, ప్రపంచంలో అన్ని అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాషలో విద్యను ప్రోత్సహిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం, 2020 జాతీయ విద్యా విధానం కూడా మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత నిచ్చాయని, పక్క రాష్ట్రాలు మాతృభాషకు అగ్రస్థానం ఇచ్చి ప్రోత్సహిస్తుండగా తెలుగు రాష్ట్రంలో కనీసం తెలుగు భాషలో పరీక్ష రాసే వెసులుబాటు రద్దు చేయడం గర్హనీయమని ఈ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించకపోతే విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జనవిజ్ఞాన వేదిక, ఇతర మేధావులతో కలిసి తెలుగు భాష పరిరక్షణ ఉద్యమం చేపడతామని సుబ్బరాజు తెలియజేశారు. అరసం కార్యదర్శి పి. పద్మజవాణి, జనవిజ్ఞానవేదిక అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మన తాతారావు, పోతు రామకృష్ణ తదితరులున్నారు.

## పొలం డబ్బులడిగితే దాడులా!...

**జనసైనికులకే రక్షణ కరువా?: వారంరోజులైనా చర్యలు శూన్యం**



కాకినాడ రూరల్ జూలై 16 : కంచె చేను మేసిన చందంగా తయారయింది నేటి పరిస్థితి. అధికారం రాకముందు ఒకతరహాగా,వచ్చాక మరోరకంగా కొందరు నేతలు మారిపోతున్నారు. వివరాల్లోకి వెళితే కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామానికి చెందిన అరవ త్రిపురసుందరి 20ఏళ్ల క్రితం తండ్రి వారసత్వంగా వచ్చిన చేను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ సమయంలో ఆమె తండ్రి వారసులుగా ఉన్న ఇద్దరు కుమారులకు పొలం ఇవ్వగా వారు దాన్ని పట్టించుకోకపోవడంతో త్రిపురసుందరి కుటుంబ సభ్యులు సహాయంతో సాగు చేసుకుంటున్నది. ఈ తరుణంలో ఆమె సోదరుడి వాటాను విక్రయించారు. ఈ సమయంలో సోదరుడి వాటాకింద రూ.10 లక్షలు ఇస్తానని తూరంగి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు అద్దంకి వీరబాబు రెండేళ్ల క్రితం హామీనివ్వడం జరిగింది. కానీ నేడు ఈ పంటభూమిని కప్పివేసేందుకు ప్రయత్నిస్తుండగా తన బాకీవున్న డబ్బులకోసం త్రిపురసుందరి వీరబాబును అడగ్గా ఎదురుదాడికి పాల్పడ్డమే కాకుండా మీ అంతు చూస్తానని పొలంవద్ద కుటుంబసభ్యులను హెచ్చరించాడు. అంతేకాక సంఘటన జరిగిన రోజు రాత్రి 11గంటల సమయంలో మహిళ అని చూడకుండా తన చేయి వెనక్కి తిప్పేసి భౌతికదాడి చేశారని ఆమె విలేకర్లకు వివరించారు. పెద్దపెద్ద రాళ్లను ఇంటిపై గంజాయిబ్యాచ్ సాయంతో వేయడంతో మా ఆయనకు సైతం వీపుభాగంలో గాయమైందని విలేకర్లకు వివరించారు. ఈ విషయాన్ని జనసేన నాయకుడైన తన తమ్ముడికి కూడా తెలియచేశామన్నారు. కానీ ఇప్పటివరకు చర్యలు లేవన్నారు. త్రిపురసుందరి కుమారుడు అరవ నురేష్ మాట్లాడుతూ తమ తాతల వారసత్వంగా వచ్చిన 20ఏళ్ల ఆస్తిలో పొలం భాగంలో 18సెంట్లను అద్దంకి వీరబాబు కొనుగోలుచేయగా, ఆ డబ్బులింతవరకు ఇవ్వలేదని ఇపుడు జనసేన నాయకుడిగా ఉన్న తనను ఎవరూ ఏం చేయలేరని తిరిగి తమపై భౌతికదాడులు చేయడంతోపాటు ఇంటిపై గొడవచేయడం సీసీ కెమెరాల్లో రికార్డయిందని, మహిళాపక్షపాతిగా చెప్పుకునే జనసేన పార్టీలోనే మహిళలపై దాడులు చేయడం సరికాదని, ఈ విషయమై ఇప్పటికయినా స్థానిక ప్రజాప్రతినిధి కలగజేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

## మాధవపట్నంలో ఉచిత వైద్య శిబిరం




మాధవపట్నం జూలై 16 : పెద్దాపురం నియోజవర్గం సామర్లకోట మండలం మాదవపట్నం గ్రామంలో వైఎస్ఆర్ కాలనీ అంగన్వాడి స్కూల్ ఎదురుగా కేర్ అండ్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విజయలక్ష్మి హాస్పిటల్ ( పెద్దాపురం) వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ విజయలక్ష్మి రోగులను వారి సమస్యలు అడిగి తెలుసుకోని బిపి, షుగరు, ఇతర స్త్రీ మరియు చిన్న పిల్లల సమస్యలను పరీక్షించి మరియు డాక్టర్. గద్దేపల్లి. సాయి దుర్గా దంత వైద్య చికిత్స సేవలు అందజేసి ఉచితంగా మందులు ఇచ్చి ఆరోగ్య సూత్రాలు చెప్పడం జరిగింది. అతిథులుగా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే వెంకటేష్ బాబు హాజరయ్యారు. ట్రస్ట్ ఛైర్మన్ జాన్ సుదర్శన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పలు ఏజెన్సీ ప్రాంతాల యొక్క పేదవారికి ఎక్కడ వైద్యం అందకపోయినా అక్కడ మా ట్రస్ట్ పేదవారి కొరకు పని చేస్తుందని జాన్ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి 120 మందికి పైగా వృద్ధులు, చిన్నపిల్లలు, మాధవపట్నం గ్రామ ప్రజలు వైద్య చికిత్స సేవలు అందుకుని ఉచితంగా మందులు ఎవ్వడం జరిగింది. కేర్ అండ్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ వారి సిబ్బంది మరియు, కే. నూకరత్నం (శ్రీ విజయలక్ష్మి హాస్పిటల్), కే.సింహాద్రి (జిల్ ఎన్జీఓ ఛైర్మన్),జి. జాన్సన్ , ఎం.సత్తిబాబు, ఎం. సుసన్న , పి.సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరికి కీలక పదవి మారుతున్న బీజేపీ లెక్కలు..

అమరావతి: ఏపీ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ ఏపీలో పక్కా వ్యూహాత్మకంగా నిర్ణయా లు తీసుకుంటోంది. మిషన్ 2029 లక్ష్యంగా అడుగులు వేస్తోంది. కూటమిలో భాగస్వామిగా బీజేపీ ఉంటూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసింది. ఇప్పటికే ఏపీ కేంద్రంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తాజా నియామకాల్లోనూ సామాజిక లెక్కలకు ప్రాధాన్యత ఇచ్చింది. కాగా, ఇప్పుడు బీజేపీ మాజీ చీఫ్ పురందేశ్వరికి కీలక పదవి కట్టబెట్టేందుకు రంగం సిద్దమైంది.ప్రధాని మోదీ దక్షిణాది రాష్ట్రాల పైన పక్కా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మిషన్ - 2029 లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి ఈ సారి మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా డిసైడ్ అయినట్లు స్పష్టం అవుతోంది. తాజాగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆరెస్సెస్ నేపథ్యం.. బీజేపీ లో సుదీర్ఘ కాలం పని చేసిన వారికే అవకాశం కల్పించారు. ఏపీ నుంచి నియమితులైన ఇద్దరు రాజ్య సభ సభ్యులనూ బీసీలనే ఎంపిక చేసారు. మిత్రపక్షం టీడీపీకి గవర్నర్ పదవి కేటాయించారు. ఇక, కేంద్ర స్థాయిలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ మిత్రపక్షాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇక, ఏపీ బీజేపీ అధ్యక్షురాలి వ్యవహరించిన పురందేశ్వరికి ప్రమోషన్ దక్కనున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం.రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో సామాజిక సమీకరణాల్లో భాగంగా మాధవ్ కు పార్టీ బాధ్యతలను అప్పగించారు. పురందేశ్వరికి రెండు పదవుల విషయంలో పరిశీలన చేస్తున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వటం పైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే, అగ్రనాయకత్వం లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీకి మహిళా అధ్యక్షురాలి నియామకం పైన చర్చలు జరుగుతోంది. అందులో పార్టీలో తొలి నుంచి కొనసాగుతున్న మహిళా నేతకు పట్టం కట్టే అవకాశం కనిపిస్తోంది. కాగా, ఏపీ నుంచి పురందేశ్వరికి లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వటం ద్వారా భవిష్యత్ సమీకరణాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్..



హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు తీపి కబురు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు ఈ దసరా నాటికి పూర్తవుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. రూ. 626.76 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్టు, 2017లో ప్రారంభమై వివిధ కారణాలతో నిలిచిపోయింది. తిరిగి పనులు ప్రారంభం కాగా.. దసరా నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కారిడార్ పూర్తయితే ఉప్పల్ ట్రాఫిక్ కష్టాలు తీరి, ఎన్ హెచ్-163పై ప్రయాణం సులభతరం అవుతుంది.హైదరాబాద్ నగర వానహదారులకు గుడ్‌న్యూస్. నగరంలో కీలకమైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అధికారులతో ఇవాళ కారిడార్ పనులను ఆయన పరిశీలించారు. ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని చెప్పారు. ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ఈ ఏడాది దసరా నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.ఈ ఎలివేటెడ్ కారిడార్‌ను ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ జిల్లాల వైపు వెళ్లే వాహనదారులకు సులభమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించడం. ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు ఎన్‌హెచ్‌ఏఐ(కేంద్ర ప్రభుత్వం) ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం సుమారు రూ. 626.76 కోట్ల వరకు ఉంటుంది. ఈ ప్రాజెక్టులో భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. భూసేకరణకు సుమారు రూ. 330 కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా.2017లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు కొన్నాళ్లుగా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో జాప్యం జరిగింది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు) వంటి అంశాల వల్ల కూడా ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయింది. దీంతో పనులను మరో సంస్థకు అప్పగించారు. ఈ జాప్యం వల్ల గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ, ట్రాఫిక్‌లో చిక్కుకుంటూ వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఉప్పల్ చౌరస్తా వద్ద నిత్యం భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే హైదరాబాద్‌లోని తూర్పు ప్రాంత ప్రజలకు, అలాగే జాతీయ రహదారి 163 (%చీఎ% 163)పై రాకపోకలు సాగించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

# ఏపీలో ఈ నెల 21న కాలేజీలు బంద్..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్య సంఘం ఈ నెల 21న కాలేజీలు బంద్ చేయాలని నిర్ణయించింది. డ్యూయల్ మేజర్ డిగ్రీ అమలు చేయాలనే డిమాండ్‌తో పాటు సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరసన తెలుపుతామని హెచ్చరించారు. డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ధర్నాకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.ఆంధ్రప్రదేశ్‌లో కాలేజీలు బంద్ ప్రకటించారు. ప్రైవేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం ఈ నెల 21న కాలేజీలు మూసివేయాలని నిర్ణయించింది. డ్యూయల్ మేజర్ డిగ్రీ అమలు చేయాలనే డిమాండ్‌తో పాటు సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరసన తెలుపుతామని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జే రమణాజీ, జి.రాజ్‌కుమార్ చౌదరి, ప్రతినిధులు పి.రాజశేఖర్, సి.విజయ్‌భాస్కర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరిలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని.. కానీ పట్టించుకోలేదన్నారు.'డిగ్రీపై ప్రొఫెసర్ వెంకయ్య కమిటీ సిఫారసులను అమలు చేసి డ్యూయల్ మేజర్ విధానం ప్రవేశపెట్టాలి. డ్యూయల్ మేజర్ విధానానికి నోటిఫికేషన్ విడుదల చేశారు.. విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాము. ఇప్పుడు సింగిల్ మేజర్ విధానం తేవాలనే నిర్ణయంతో పరిస్థితి గందరగోళంగా మారింది. వెంటనే డిగ్రీ అడ్మిషన్లకు షెడ్యూల్ ప్రకటించి, ఫీజుల బకాయిలు ఇవ్వాలి' అని తెలిపారు. 'డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ధర్నా చేస్తాము' అని విద్యార్థి సంఘాలు ఉమ్మడిగా పిలుపునిచ్చాయి. ఈ మేరకు పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఏ, పీడీఎస్ఓ ఆవిష్కరించారు.రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో మిగిలిన సీట్లను వెంటనే భర్తీ చేయాలని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ముందుగానే ఇవ్వాలని సూచించారు. సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సంక్షేమ సహాయకులు గురుకులాలు, వసతి గృహాలను తనిఖీ చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు.ఈ నెల 21న ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యం బంద్ పిలుపు ఆసక్తికరంగా మారింది. ఆ రోజు ప్రైవేట్ డిగ్రీ కాలేజీలన్నీ మూకుమ్మడిగా మూతపడే అవకాశం ఉంది.

# అధికారులపై ఎమ్మెల్యే ఫైర్.. 'పని చేయడానికి వస్తున్నారా.. లేక టైంపాస్ చేయడానికి వస్తున్నారా..'

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కార్యాలయానికి టైంపాస్ కోసం వస్తున్నారా అని నిలదీశారు. అభివృద్ధి పనుల్లో జాప్యంపై అసహనం వ్యక్తం చేస్తూ, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ఆమె అధికారులను సూటిగా ప్రశ్నించడంతో సమావేశం వేడెక్కింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాలంటే ఇది చదవాల్సిందే. అలానే సబితా ఇంద్రారెడ్డి ఏం కామెంట్స్ చేయారంటే..%ప్రభుత్వ అధికారుల్లో కొందరు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. సమయానికి రారు.. ప్రజా సమస్యలను పెద్దగా పట్టించుకోరు. చాలామంది అధికారులు అసలు ప్రజా సమస్యల గురించి మేం ఎందుకు పట్టించుకోవాలి అన్నట్లు ప్రవర్తిస్తారు. జనాలు కూడా అధికారులు నిర్లక్ష్యాన్ని అలానే సహిస్తుంటారు.. తప్పు ఇదేమని గట్టిగా నిలదీయలేరు. వారిపై ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలీదు. తాజాగా అధికారులు ఇలానే నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు పని చేయడానికి వస్తున్నారా.. లేక టైం పాస్ చేయడానికి ఆఫీసుకు వస్తున్నారా అంటూ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.


# నాసిరకం భోజనం పెడుతున్నారు, గొడ్డు చాకిరీ చేయిస్తున్నారు.. ఎమ్మెల్యే ఎదుటే కస్తూర్బా విద్యార్థినుల ఆవేదన



కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించగా, విద్యార్థినులు తమ సమస్యలను కన్నీటితో వెల్లడించారు. కూర సరిగా లేక అన్నం మాత్రమే తింటున్నామని, తమతో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మంచి పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం జీఓలు జారీ చేసినా క్షేత్ర స్థాయిలో మాత్రం అవి అమలు కావడం లేదు.కరీంనగర్ జిల్లా కేశవపట్నంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఎమ్మెల్యే ఎదుటే కన్నీళ్లు పెట్టుకుని మరీ తమ సమస్యలు వెల్లడించారు. కూర సరిపడనంత లేకపోవడంతో అన్నమే తింటున్నామని, తమతో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారంటూ ఘొల్లుమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేవశపట్నంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న మెనూను ఆరా తీసిన ఎమ్మెల్యే.. అనంతరం బాలికలతో మాట్లాడారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంతో అక్కడ ఉన్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో పనులు చేయించడం ఏంటంటూ మండిపడిన ఎమ్మెల్యే.. మరోసారి ఇలా జరిగితే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు.ఎమ్మెల్యేతో బాలికలు మాట్లాడుతూ.. తమకు నాసిరకం భోజనం పెడుతున్నారని, కూర రెండోసారి వడ్డించకపోవడంతో కేవలం అన్నం తింటున్నామని ఎమ్మెల్యే ఎదుటే కన్నీరుమున్నీరుగా విలపించారు. తమతో చపాతీలు, పూరీలు చేయిస్తున్నారని.. గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఎమ్మెల్యేకు తమ బాధలు చెప్పుకొన్నారు.గతంలో కూడా వికారాబాద్ జిల్లా మారపల్లి కేజీబీవీ స్కూల్ విద్యార్థినులు వసతులు సరిగా లేవంటూ ఆందోళన చేశారు. ఉడికీ ఉడకని అన్నం వడ్డిస్తున్నారని, అన్నంలో పురుగులు వస్తున్నాయంటూ స్కూల్ గేటు ఎదురే నిరసన చేపట్టారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలేదని నిరసన తెలిపారు. విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు.తెలంగాణలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో గత నెలలోనే ప్రభుత్వం ఫుడ్ మెనూను మార్చింది. జూన్ 12 నుంచి కొత్త మెనూ అమల్లోకి వచ్చింది. నెలకు రెండుసార్లు మాంసాహారం వడ్డించడంతో పాటు వారంలో ఐదుసార్లు గుడ్లు అందించాలని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి రోజూ ఆహారంలో నెయ్యి కూడా చేర్చాలని, అదేవిధంగా బాలికల ఆరోగ్యానికి అనుగుణంగా రూపొందించినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం విద్యార్థినులకు మెరుగైన ఆహార సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం అవి పూర్తిగా అమలు కావడం లేదు.

# విశాఖపట్నం నుంచి ముంబై వెళ్లడం ఇక ఈజీ.. ఆగస్టు 1 నుంచి విమాన సేవలు

విశాఖపట్నం: విశాఖపట్నం విమానాశ్రయం నుండి ఆగస్టు 1 నుండి విశాఖపట్నం-పోర్టు బ్లెయిర్, విశాఖపట్నం-ముంబైలకు కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలు ఈ సేవలను అందిస్తాయి. ఈ విమానాలు సోమ, శుక్ర, శనివారాల్లో అందుబాటులో ఉంటాయి. అలాగే, కర్నూలు-విజయవాడ మధ్య ప్రతిరోజు విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల విశాఖపట్నం నుండి అబుదాబి, భువనేశ్వర్‌కు విమాన సేవలు ప్రారంభమయ్యాయి.విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. విశాఖపట్నం-పోర్టు బ్లెయిర్.. విశాఖపట్నం-ముంబై విమాన సర్వీసుల్ని ప్రారంభించనున్నారు. ఈ కొత్త విమాన సర్వీసుల్ని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి అందుబాటులోకి తీసుకొస్తారు. ఈ రెండు విమాన సర్వీసులు ప్రతి సోమ, శుక్ర, శనివారాల్లో నడుస్తుంది. విశాఖపట్నం-పోర్టు బ్లెయిర్ షెడ్యూల్ చూస్తే.. విశాఖపట్నంలో ఉదయం 8 గంటలకు బయలుదేరి 10 గంటలకు పోర్ట్ బ్లెయిర్ చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో ఉదయం 10.30కి బయలుదేరి మధ్యాహ్నం 12.25కు విశాఖపట్నం చేరుకుంటుంది.విశాఖపట్నం-ముంబై విమాన సర్వీస్ షెడ్యూల్ ఇలా ఉంది. ఈ విమాన సర్వీస్ ఆగస్టు ఒకటి నుంచి ఉదయం సర్వీసు ప్రారంభం కానుంది. ఈ విమానం ముంబైలో ఉదయం 7 గంటలకు బయలుదేరి 9.05కు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి ఉదయం 9.40కి బయలుదేరుతుంది. ఈ మేరకు వివరాలను విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. విశాఖపట్నం-ముంబై మధ్య ఇప్పటికే సాయంత్రం ఓ సర్వీసు నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉదయం పూట మరో సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు.మరోవైపు ఇటీవల కర్నూలు- విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. వారంలో మూడు రోజులపాటు కర్నూలు- విజయవాడ మధ్య సర్వీసుల్ని ఇండిగో సంస్థ నడుపుతోంది. అయితే త్వరలో కర్నూలు-విజయవాడ మధ్య ప్రతి రోజూ విమాన సర్వీసులు



నడిపేందుకు చర్యలు తీసుకుంటామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. అంతేకాదు జూన్ నెలలో విశాఖపట్నం నుంచి అబుదాబికి, విశాఖపట్నం నుంచి భువనేశ్వర్‌కు, విజయవా నుంచి బెంగళూరుకు విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశాఖపట్నం, విజయవాడల నుంచి కొత్త విమాన సర్వీసుల సంఖ్య పెరిగింది.

# ఏపీకి వస్తున్న 'మైక్రోసాఫ్ట్'.. అక్కడే ఫిక్స్, త్వరలో ఎంవోయూ




అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి! ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటమ్ వ్యాలీలో క్వాంటమ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే ఐబీఎం క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడానికి ఒప్పందం చేసుకోగా, మైక్రోసాఫ్ట్ కూడా అదే బాటలో నడుస్తోంది. ఈ మేరకు 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనం నిర్మించనున్నారు. క్వాంటమ్ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ ముందుండటంతో పరిశోధన కేంద్రం కోసం అమరావతిని ఎంచుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు మరో దిగ్గజ కంపెనీ రాబోతోంది.. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటమ్ వ్యాలీకి వస్తోంది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ క్వాంటమ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీని కోసం క్వాంటమ్ కంప్యూటర్‌ను తీసుకురానుంది.. అధికారులతో చర్చలు జరిగాయి. త్వరలో ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ మధ్య ఎంవోయూ కుదరనుంది. ఇప్పటికే ఐబీఎం 156 క్యూబిట్‌ల సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. తాజాగా మైక్రోసాఫ్ట్ కూడా అదే బాటలో నడుస్తోంది. ఐబీఎం సంస్థ క్వాంటమ్ కంప్యూటర్‌కు భిన్నంగా మైక్రోసాఫ్ట్ మరో క్వాంటమ్ కంప్యూటర్ ఉంటుంది. క్వాంటమ్ కంప్యూటర్ల సాంకేతికత పలు రకాలు.. వీటిలో సూపర్ కండక్టింగ్, ట్రాప్డ్ అయాన్, ఫోటానిక్, టోపోలాజికల్, న్యూట్రల్ ఆటమ్‌లు ఉన్నాయిఅమరావతిలో ఏర్పాటు కాబోయే క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనం కట్టనుంది. ఇది 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ భవనాన్ని ఎవరు నిర్మిస్తారు? మైక్రోసాఫ్ట్ స్వంతంగానా? లేక ప్రభుత్వమా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై ఎంవోయూ సమయంలో ఒక నిర్ణయం తీసుకుంటారని అధికారులు చెబుతున్నారు. అమెరికాలోని ప్రధాన కార్యాలయంలో మైక్రోసాఫ్ట్ 50 క్యూబిట్స్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేసింది. క్వాంటమ్ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ ముందుండటంతో పరిశోధన కేంద్రం కోసం అమరావతిని ఎంచుకుంది. మైక్రోసాఫ్ట్ సంస్థ అమెరికా తర్వాత హైదరాబాద్‌లో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.ఏపీ ప్రభుత్వం అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 90 లక్షల చదరపు అడుగుల సదుపాయాలను కల్పించాలని టార్గెట్ పెట్టుకుంది. 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐబీఎం సంస్థ కోసం, ఐటీ హార్డ్‌వేర్ తయారీ కంపెనీల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని అధికారులు తెలిపారు. ఎక్కువ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది. అలాగే వాటిని ఎగుమతి చేస్తుంది. అమెరికాలో ఉన్న ప్రధాన కేంద్రం తర్వాత హైదరాబాద్‌లో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.అమరావతి క్వాంటమ్ వ్యాలీలో దశల వారీగా సదుపాయాలు కల్పిస్తారు. మొత్తం 90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఐబీఎం సంస్థకు మరియు ఐటీ హార్డ్‌వేర్ తయారీ కంపెనీలకు కలిపి 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనం నిర్మిస్తారు. గూగుల్, అమెజాన్, అయాన్‌క్యూ వంటి సంస్థలు క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో అనేక సాంకేతికతలపై పరిశోధనలు చేస్తున్నాయి. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి మరికొన్ని దిగ్గజ కంపెనీలను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.. అందుకే వివిధ సంస్థలతో సంప్రదింపులు చేస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ భవిష్యత్తును అంచనా వేయలేమని.. అందరితో చర్చిస్తున్నట్లు చెబుతున్నారు.

# గోకర్ణం గుహలో ఆ రెండు వారాలు.. అనుభవాలను పంచుకున్న రష్యన్ మహిళ

గోకర్ణ సమీపంలోని గుహలో ఓ రష్యన్ మహిళ రహస్య జీవనం సాగిస్తుండగా పోలీసులు రక్షించారు. నైనా కుటినా అనే రష్యన్ మహిళ కేవలం ఇద్దరు కుమార్తెలతో కలిసి దాదాపు రెండు వారాల పాటు అక్కడే ఉన్నట్లు గుర్తించారు. తాజాగా ఓ అంతర్జాతీయ వార్తా సంస్థతో మాట్లాడిన ఆమె తన అనుభవాలను పంచుకున్నారు. పెయింటింగ్స్ వేస్తూ.. పాటలు పాడుతూ, పుస్తకాలు చదువుతూ ఇద్దరు పిల్లలతో చాలా ప్రశాంతంగా కాలం గడిపినట్లు తెలిపారు. తనకు నలుగురు సంతానం అని.. పదిహేనేళ్లపాటు అనేక దేశాల్లో పర్యటించినట్లు నైనా కుటినా చెప్పుకొచ్చింది. గత పదిహేనేళ్లుగా 20 దేశాలు తిరిగానని వెల్లడించారు. తన నలుగురు పిల్లలు ఒక్కొకరు ఒక్కోచోట జన్మించారని రష్యన్ మహిళ వెల్లడించింది. ప్రసవానికి సంబంధించిన అన్ని విషయాలు తనకు తెలుసునని, ఆసుపత్రులు, వైద్యులు.. ఎవరి సాయం లేకుండానే తనకు డెలివరీ అయ్యిందని తెలిపింది. సూర్యోదయంతోనే నిద్రలేచి, పక్కనే ఉన్న నదిలో స్నానాలు చేస్తూ.. ప్రకృతి ఒడిలో గడిపామని ఆమె చెప్పింది. పక్కనున్న గ్రామాల నుంచి సరుకులు తెచ్చుకునేవారమని అన్నది. సీజన్‌ను బట్టి పొయ్యి లేదా గ్యాస్ స్టవ్ మీద వంట చేసుకునేవారమని చెప్పింది. ప్రస్తుతం తమను అసౌకర్యమైన, మురికిగా ఉండే ప్రదేశంలో ఉంచి కేవలం అన్నం మాత్రమే పెడుతున్నారని నైనా కుటినా వాపోయింది. తన వస్తువుల్లో చాలావాటిని తీసేసుకున్నారని చెప్పింది. తొమ్మిది నెలల క్రితం



చనిపోయిన తన కుమారుడి అస్థికలు కూడా తీసుకెళ్ళిపోయారంది. తన గురించి జరుగుతున్న ప్రచారమంతా అబద్ధమని చెప్పింది. తాను శిక్షణ పొందిన ఉపాధ్యాయురాలిని కావడం వల్ల తన చిన్నారులకు చదువు చెప్పుతున్నానని తెలిపింది. తన పిల్లలు ఎంతో చురుకుగా ఉన్నారని వివరించింది. బొమ్మలు గీస్తూ, వీడియోలు చిత్రీకరించడం ద్వారా ఆదాయం పొందుతున్నానని నైనా కుటినా స్పష్టం చేసింది. అయితే వ్యక్తిగత కారణాలతోనే రష్యాకు వెళ్లడం లేదని నైనా చెప్పుకొచ్చింది. నాలుగు దేశాలు తిరిగి భారత్‌కు వచ్చానని తెలిపింది. ఈ ప్రదేశం, ఇక్కడి ప్రజలు, వాతావరణం అంటే చాలా ఇష్టమని కుటినా పేర్కొన్నారు. రష్యన్ రాయబార కార్యాలయంతో టచ్‌లోనే ఉన్నానని ఆమె క్లారిటీ ఇచ్చారు.

# కదిలే బస్సులో ప్రసవించి.. కిటికీలో నుంచి బిడ్డను విసిరేసిన తల్లి!




పూణె : మహారాష్ట్రలోని పర్భానీ జిల్లాకు చెందిన నిండు గర్భిణీ రితికా ధేరే (19), ఆమె భర్త అల్తాఫ్‌షేక్‌తో కలిసి పుణె నుంచి పర్భానీకి స్లీపర్ కోచ్ బస్సులో ప్రయాణిస్తుంది. సంత్ ప్రయాగ్ ట్రావెల్స్ బస్సులో స్లీపర్ కోచ్‌లో ఈ జంట ప్రయాణిస్తోంది. అయితే మార్గం మధ్యలో బస్సులోనే రితికాకు ప్రసవ నొప్పులు వచ్చాయి. అక్కడే ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆనక ఆ బిడ్డను ఓ గుడ్డలో చుట్టి బస్సు కిటికీలో నుంచి రోడ్డుపై విసిరేశారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో పత్రి–సేలు రోడ్డు మార్గంలో జరిగింది. బస్సు కిటికీలో నుంచి గుడ్డతో చుట్టబడిన ఏదో వస్తువు విసిరివేయబడటాన్ని గమనించిన ఓ ప్రయాణీకుడు వెంటనే అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వాహనం నుండి ఏదో పడవేయబడటం చూసిన బస్సు డ్రైవర్.. బస్సును రోడ్డుపక్కన ఆపి ఆ జంటను ప్రశ్నించాడు. తన భార్య మోషన్ సిక్నెస్ కారణంగా వాంతులు చేసుకుందని డ్రైవర్ కు అల్తాఫ్‌షేక్ చెప్పాడు. ఇంతలో రోడ్డుపై గుడ్డలో రక్తం మడుగులో పడిఉన్న నవజాత శిశువును చూసిన కొందరు స్థానికులు వెంటనే 112 అత్యవసర హెల్ప్‌లైన్‌తో పోలీసులకు ఫోన్ చేశాడు. అయితే రోడ్డుపై పడేయడంతో శిశువు తీవ్రంగా గాయపడి మరణించింది. సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు బస్సును అడ్డగించి రితికా, అల్తాఫ్‌షేక్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో బిడ్డను పెంచలేకనే వదిలించుకోవడానికి కిటికీలో నుంచి రోడ్డుపైకి విసిరేసినట్లు ఆ జంట నేరం అంగీకరించారు. రితికా, అల్తాఫ్‌షేక్ ఇద్దరూ పర్భానీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరు గత ఏడాదిన్నర కాలంగా పూణేలో నివసిస్తున్నారు. వీరికి వివాహం జరిగినట్లు చెప్పుకున్నప్పటికీ, వారి సంబంధాన్ని నిర్ధారించడానికి వారి వద్ద ఎటువంటి పత్రాలు లభ్యంకాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు.. రితికాను వైద్య సంరక్షణ కోసం ఆస్పత్రికి తరలించారు. తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

# అశోక్ గజపతిరాజుపై వైసీపీ నేత పొగడ్తల వర్షం



గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజుపై వైసీపీ నేత పొగడ్తల వర్షం కురిపించారు. గవర్నర్ పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు వైసీపీ నెల్లిమర్ల ఇన్‌చార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు. గజపతిరాజు ఈ ప్రాంతానికి ఖ్యాతి తెచ్చిన మహానుభావులు అంటూ కొనియాడారు. నీతి, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేశారు కాబట్టే ఉన్నతమైన పదవులు దక్కాయని చెప్పారు వైసీపీ నేత అప్పలనాయుడు. అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ కావడం సంతోషంగా ఉందన్నారు. అశోక్ గజపతిరాజు ఏ జన్మలోనో పుణ్యం చేసుకున్నారని అన్నారు. పదవి ఇచ్చిన బీజేపీకి ధన్యవాదాలు తెలిపారు అప్పలనాయుడు. కాగా, గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. అశోక్ గజపతి రాజు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో.. ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఉమ్మడి ఏపీలో మంత్రిగా, కేంద్ర మంత్రిగా ఇలా వివిధ హోదాల్లో ఆయన సేవలు అందించారు.. భారతదేశ సంస్థానాల్లోకెల్లా అత్యంత గౌరవం పొందిన గజపతిరాజుల వారసుడిగా.. రాజకీయంగాల్లోకి వచ్చిన అశోక్ గజపతిరాజు.. జనతా పార్టీ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1978లో తొలిసారి విజయనగరం ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన%ొ% ఆ తర్వాత 1983 నుంచి 2009వరకు.. ఒక్క 2004లో తప్ప.. వరుస విజయాలు నమోదు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించారు. 2014లో తొలిసారి విజయనగరం ఎంపీగా పోటీచేసి గెలిచిన గజపతిరాజు%ొ% మోదీ కేబినెట్‌లో విమానయాన మంత్రిగా పనిచేసి జాతీయస్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. 2018 మార్చిలో ఏపీ స్పెషల్ స్టేటస్ కేంద్రపదవికి రాజీనామా చేశారు. చంద్రబాబు సమకాలీకుడిగా పేరొందిన అశోక్%ొ% పొలిట్ బ్యూరో సభ్యుడిగా టీడీపీకి విశేషమైన సేవలందించారు. అశోక్ గజపతి రాజుకు క్లీన్ ఇమేజ్ ఉంది. అయితే వయోభారంతో 2024 ఎన్నికలకు దూరంగా ఉండి, తన స్థానంలో కుమార్తె అదితి గజపతిని బరిలో నిలిపి.. ఆమెతో పాటు జిల్లాలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి నుంచి.. ఆయనకు సరితూగే పదవి తప్పక వస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఎట్టకేలకు ఆ ప్రచారం నిజమై%ొ% రాజుగారికి గవర్నర్ గిరీ దక్కింది. గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్‌గజపతికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీకి చెందిన నేత నుంచి ప్రశంసలు అందడం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది.

# ఓర్నీ ప్రేమ పిచ్చి తగలెయ్యా.. ప్రియురాలు ఫోన్ లిఫ్ట్ చేయట్లేదని.. ఏకంగా

అమరావతి :ప్రస్తుత జనరేషన్ యువతకు ప్రాణాలు అంటే లెక్కలేకుండా పోతుంది. చిన్న చిన్న విషయాలకే ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రేమలో ఫెయిలయ్యామని, ప్రేమించిన వారు తిట్టారని, ప్రేమించిన అమ్మాయి తనతో మాట్లాడట్లేదని, పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయని, తల్లిదండ్రులు తిట్టారని, ఫ్రెండ్స్ ఏడిపించారని ఇలా చిన్న చిన్న సమస్యలకు ప్రాణాలు తీసుకొని కంటి రెప్పలా చూసుకుంటున్న కన్నవారికి కడుపుకోతను మిగిల్చి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోతున్నారు. ప్రాణాలు తీసుకునేంత ధైర్యం చేసిన వీరు.. ఆ ధైర్యాన్ని తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎందుకు ఉపయోగించట్లేదో ఎవ్వరికీ అర్థంకాని ఒక ప్రశ్నలా మిగిలిపోతుంది. తాజాగా ఇలానే ప్రేమించిన అమ్మాయి తనతో మాట్లాడట్లేదని, తన కాల్స్‌కు రిప్లై ఇవ్వట్లేదనే మనస్తాపంలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన అనంతపురం జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అనంతపురం జిల్లా



వజ్రకరూరు మండలం వెంకటపల్లి తాండాకు చెందిన జయపాల్ నాయక్ (19) అనే యువకుడు ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ.. మన్నూరులో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అతనికి వజ్రకరూరుకు మండలానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా కొన్నాళ్లకు ప్రేమగా మారింది. దీంతో ఇద్దరు కొన్నాళ్ల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ మధ్య సదరు యువతి అతనితో మాట్లాడడం తగ్గించింది. జయపాల్ ఫోన్ చేసినా ఆమె స్పందిచకపోవడంతో మనస్తాపం చెందిన జయపాల్ నాయక్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిన జయపాల్ నాయక్‌ను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని కిందకు దించి పరిశీలించారు. అతనకు అప్పటికే చనిపోయినట్టు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ ఆలయంలో ఏకాదశి రోజున కూడా అన్నం ప్రసాదంగా ఇస్తారు..?



న్యూఢిల్లీ : హిందూ మతంలో ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున విష్ణువు అనుగ్రహం కోసం ఉపవాసం ఉంటారు. మత విశ్వాసం ప్రకారం ఏకాదశి రోజున అన్నం తినడం నిషిద్ధం. అయితే ఏకాదశి రోజున బియ్యం తినే ఆలయం ఉందని మీకు తెలుసా. ఈ ఆలయం ఛార్ ధామ్ యాత్రలో ఒక పుణ్యక్షేత్రం అయిన పూరీ జగన్నాథ ఆలయం. ఈ ఆలయంలో ఏకాదశి రోజున కూడా అన్నం తినే సంప్రదాయం ఉంది. జగన్నాథ పురిలో ఏకాదశి తిథి ప్రభావం ఉండదని చెబుతారు. అయితే జగన్నాథ పురిలో ఏకాదశి రోజున బియ్యం ఎందుకు తింటారో తెలుసుకుందాం. జగన్నాథపురిలో ఏకాదశి ప్రాముఖ్యత ఏమిటి ? దేశంలో ఏకాదశి నాడు అన్నాన్ని తినే ఏకైక ఆలయం జగన్నాథ్ పూరి. ఈ ఆలయంలో ఏకాదశి రోజున అన్నాన్ని మహాప్రసాదంగా ఇస్తారు. జగన్నాథ్ పూరిలో ఏకాదశిని “అల్లి ఏకాదశి”గా జరుపుకుంటారు. అంటే ఈ రోజున అన్నంతో పాటు ఇతర ధాన్యాలతో చేసిన ఆహారాన్ని తింటారు. అయితే సాధారణంగా ఏకాదశి రోజున ఉపవాసం ఉంటారు, అన్నం తినరు. జగన్నాథపురిలో ఏకాదశి నాడు అన్నం ఎందుకు తింటారంటే పూరి ధామ్‌లో ఏకాదశి రోజున అన్నం తినే ఈ సంప్రదాయం జగన్నాథుని మహా ప్రసాదంతో ముడిపడి ఉంది. పురాణాల ప్రకారం ఒకసారి బ్రహ్మ దేవుడు జగన్నాథుని మహా ప్రసాదాన్ని స్వీకరించడానికి పూరీకి చేరుకున్నాడు. అయితే అప్పటికి ప్రసాదం అయిపోయింది. ఒక కుక్క తింటున్న ప్రసాదంలో కొన్ని అన్నం మెతుకులు మాత్రమే మిగిలి ఉన్నాయి. బ్రహ్మ దేవుడు మిగిలిన అన్నాన్ని ఆ కుక్కతో కలిసి భక్తితో తిన్నాడు. ఈ సంఘటన ఏకాదశి రోజున జరిగిందని చెబుతారు. దీనిని చూసిన జగన్నాథుడు సంతోషించి.. తన మహా ప్రసాదానికి ఏకాదశి నియమం వర్తించదని.. ఏకాదశి రోజున అన్నం తినమని జగన్నాథుడు స్వయంగా భక్తులను ఆదేశించాడు. కనుక ఈ క్షేత్రంలో అప్పటి నునిచి ఏకాదశి నాడు అన్నాన్ని ప్రసాదంగా అందిస్తారు. భక్తులు అన్నాన్ని మహా ప్రసాదంగా తింటారు. ఈ ప్రత్యేకమైన సంప్రదాయం జగన్నాథ ఆలయ వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. బద్రీనాథ్ ధామ్‌లో ఏకాదశి నాడు అన్నం కూడా తింటారు. దీనితో పాటు బద్రీనాథ్ ధామ్‌లో కూడా ఏకాదశి రోజున అన్నం తినే సంప్రదాయం ఉంది. బద్రీనాథ్ ధామ్‌ను శ్రీ మహా విష్ణువు నివాసంగా భావిస్తారు. పురాణాల ప్రకారం శ్రీ మహా విష్ణువు ఒక పూజారికి కలలో కనిపించి , ఏకాదశి రోజున తన ధామ్‌లో అన్నం నైవేద్యం పెట్టాలని, భక్తులకు కూడా మహా ప్రసాదంగా పెట్టాలని చెప్పాడు . అందువల్ల బద్రీనాథ్ ధామ్‌లో బియ్యంతో చేసిన కిచిడి ప్రసాదాన్ని ఏకాదశి నాడు అందించి భక్తులకు పంపిణీ చేస్తారు.

# ఆ దేశంలో వింత సంప్రదాయం.. తల్లి బతికి ఉండగానే శవపేటికను తెచ్చే తనయులు..

న్యూఢిల్లీ : మన పొరుగు దేశం చైనాలో చాలా వింత సంప్రదాయాలు ఉన్నాయి. ఈ వివిధ సంప్రదాయాల ద్వారా ప్రపంచంలో ప్రత్యేకంగా నిలుస్తుంది. అదేవిధంగా చైనా ప్రస్తుతం ఒక వింత సంప్రదాయంతో వార్తల్లో నిలిచింది. ఈ వింత సంప్రదాయం ఏమిటంటే.. తల్లి దీర్ఘాయుస్సు ని కోరుకుంటూ కొడుకు చేసే పని.. తల్లి బతికి ఉండగానే ఒక శవపేటికను ఊరేగింపుగా వెళ్లడం. ఇలా చేయడం వలన తల్లి ఆయుష్షు పెంచుతుందని ఇక్కడి ప్రజలు నమ్ముతారు. కొన్ని దేశాల వింత ఆచారాల గురించి మనం విన్నప్పుడు లేదా అలాంటి ఆచారాలకు సంబంధించిన వీడియోలు చూసినా ఇది నిజమేనా అంటూ ఆశ్చర్యపోతాం. అంతేకాదు అసలు ఈ ఆచారాలు ఎందుకు ఉన్నాయి తెలుసుకోవాలని భావిస్తాం. ఇప్పుడు చైనాలోని ఒక గ్రామంలో ప్రత్యేకమైన ఆచారం నెట్టింట్లో వైరల్ అవుతుంది. ఎక్కడైనా శవపేటికను మరణం తర్వాత మాత్రమే ఇంటికి తీసుకువస్తారు.. అయితే ఈ గ్రామంలో మాత్రం శవపేటికను మరనించాల్సిన వ్యక్తి బతికి ఉన్నప్పుడు తీసుకువస్తారు. వృద్ధులను అందులో ఉంచుతారు. ఇదే ఈ గ్రామం ఆచారం. చైనాలోని ఈ గ్రామంలో ఇలాంటి ఆచారాన్ని నేటికీ పాటిస్తున్నారు. ఈ గ్రామంలోని ఒక వ్యక్తి తన తల్లి కోసం ఒక శవపేటికను తయారు చేసియించి ఆమె తల్లిని



ఆ శవపేటికమీద ఉంచి..ఆమెను ఊరేగించాడు. ఈ వింత ఆచారం వెనుక ఉన్న నమ్మకం వింటే ఖచ్చితంగా ఆశ్చర్యపోతారు. ఇది చైనాలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే ఒక ఆచారం. ఇది జీవితానికి, దీర్ఘాయువుకు చిహ్నం. శవ పేటికను తీసుకుని రావడం సంప్రదాయం అని చెబుతారు. ఎవరి ఇంట్లో అయినా 70 ఏళ్లు నిండిన వ్యక్తీ ఉంటే.. వెంటనే.. అతను తన కోసం ఒక శవపేటికను తయారు చేసుకుని ఇంట్లో ఉంచుకుంటాడు. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అతను తన దైనందిన జీవితంలో ఆ శవపేటికను ఉపయోగిస్తాడు. ఈ ప్రత్యేకమైన ఆచారం ఆయుర్దాయం పెంచుతుందని, వ్యక్తిని మానసికంగా మరణానికి సిద్ధం చేస్తుందని నమ్ముతారు. మరణం, శవపేటిక భయంకరం విషయాలు కాదు.. ప్రతి మనిషి మనస్ఫూర్తిగా అంగీకరించాల్సిన విషయాలు%ొ% గౌరవానికి చిహ్నం అని చెబుతారు. అందుకనే ఈ గ్రామాల్లో వృద్ధులు ఉంటే.. ఆ ఇంట్లో శవపేటికను ముందుగా ఉంచడమే కాదు జీవించి ఉన్న వ్యక్తి అంత్యక్రియలను కూడా ఒక పండగలా చేస్తారు. ఈ వేడుకలు ‘చివరి వీడ్కోలు’ కాదని, జీవితాన్ని గౌరవించే సాంస్కృతిక సంప్రదాయమని ఇక్కడి ప్రజలు చెబుతారు. ఈ శవపేటికను తరువాత ఊరేగింపుగా తీసుకెళ్తారు. దీనిని 8 లేదా 16 మంది తీసుకువెళతారు. అక్కడి జానపద నమ్మకాలలో దీనిని ఎనిమిది అమరజీవులు లేదా ఎనిమిది వజ్రాలు అని పిలుస్తారు. ఈ సమయంలో, శవపేటికను నేలపై ఉంచకూడదు. ఇది ఒక అలిఖిత నియమం అని చెబుతారు. ఈ సమయంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవడానికి వేలాది మంది స్వచ్ఛంద సేవకులుగా నిలబడతారు. ఈ మొత్తం దృశ్యం భావోద్వేగంగా మాత్రమే కాదు.. ఇందులో ఒక సంస్కృతి కూడా కనిపిస్తుందని చూపరులు చెబుతారు.

# Pending but Pivotal: India-US Set Sights on $5 Billion Defence Backlog

Amid intensifying global tensions, India and the US are working to resolve over $5 billion in pending defence deals critical to India's military modernisation. At stake are engine transfers, joint production agreements and strategic collaborations that could redefine India's self-reliance goals In what could become one of the biggest boosts yet to India's push for military modernisation and strategic self-reliance, New Delhi and Washington are racing to untangle a massive backlog of pending defence deals, with high-level talks intensifying over the past week. The pending figure — estimated by officials to be well over $5 billion — has emerged as a symbol of both the promise and the unfinished business at the core of the world's most closely watched democratic security partnership.At the centre of the story is an unfulfilled order that India's state-run Hindustan Aeronautics Limited (HAL) signed back in February 2021. The order, for 99 GE F404 jet engines, is critical to equipping the indigenous Light Combat Aircraft (LCA) Tejas Mk-1A, which remains a point of pride for India's homegrown aviation sector and a showcase of Prime Minister Narendra Modi's Aatmanirbhar Bharat vision in defence. But four years on, only one engine has actually arrived in India, causing major production delays for the 83 Mk-1A jets on order for the Indian Air Force. HAL insiders say that if the backlog is not cleared soon, it could push back squadron induction timelines well into the 2030s.The delay has become a sticking point in the broader defence trade relationship, which has grown rapidly since the early 2000s but remains riddled with gaps. Alongside the F404 engines, a more ambitious pact involving the F414 engine — an advanced variant meant to power the more capable Tejas Mk-2 — is also stuck at the final paperwork stage. The deal is worth around $1 billion and, crucially, promises a transfer of up to 80 per cent of the technology to India's domestic industry, boosting indigenous capabilities under the Govern ment's drive for defence self-reliance. For a country that has long struggled with dependence on foreign engines to power its fighter fleet, the F414 deal could mark a turning point. But even this flagship joint-production promise has yet to clear the last bureaucratic hurdles.In recent meetings at the Pentagon, US Defence Secretary Pete Hegseth and External Affairs Minister S Jaishankar signalled that both Governments recognise the urgency. In carefully worded statements, Washington expressed "guarded optimism" that the engine sales would be pushed across the finish line in the coming months. Sources say the final details are likely to be ironed out before the much-anticipated signing of a new 10-year defence partnership framework agreement later this year. The framework will replace the existing roadmap that expires in 2025 and is being pitched by both capitals as a bedrock for expanded co-production, supply-chain resilience, intelligence cooperation and logistics sharing — key priorities for the Modi Government's strategic visi on for a secure and self-reliant India.For India, the list of pending items goes beyond engines. The Indian Navy has long sought to add six more P-8I Poseidon maritime patrol aircraft to its fleet to tighten surveillance across the Indian Ocean — an increasingly contested maritime space where Chinese naval presence has grown steadily in the past decade. That deal too is part of the same backlog, with negotiations on pricing and offsets dragging on. The Army, meanwhile, has pushed for co-production of Javelin anti-tank guided missiles, as well as a possible collaboration on Stryker armoured vehicles, to fill critical gaps in its mechanised forces and strengthen India's ability to stand on its own feet in defence production.Behind these military numbers lies a larger geopolitical wager. The United States sees India as a pivotal partner in its Indo-Pacific strategy — an essential counterweight to China's assertive maritime and territorial push. Recent reports that China has tested advanced 'blackout bombs' — low-yield electromagnetic pulse (EMP) weapons designed to cripple enemy electronics without direct destruction — have further rattled security planners in Delhi. Such disruptive technology raises fears of future battlefield scenarios where communications, air defence radars, and command centres could be blinded in minutes. Defence experts say clearing the pending deals with the US, especially those involving advanced avionics, electronic warfare and resilient command networks, is now all the more critical to build credible deterrence — an objective the Modi Gove rnment has repeatedly prioritised through its push for modernisation and strategic autonomy.Successive US administrations have pitched India as a natural defence partner, upgrading its status with a special waiver for high-end technology transfers typically reserved for NATO allies. The Trump administration even went a step further, dangling the prospect of supplying India with F-35 stealth fighters if Delhi chose to take that leap. The pitch, repeated by Trump during his last visit to India, drew sharp criticism from opposition parties back home, which questioned whether India should spend billions on imported fifth-generation fighters at a time when its own stealth fighter programme is inching forward under the Aatmanirbhar Bharat banner.

# NITI Aayog's Human Capital Revolution

As India's premier policy think tank, NITI Aayog has catalysed a decade-long transformation, placing human capital at the heart of national development and policy reform In a country as vast and varied as India, the true measure of progress lies not merely in GDP figures or infrastructure milestones but in how well a nation nurtures its people. Human capital — our education, skills, health, and productivity — is not just an economic asset but a moral imperative. Over the last ten years, a quiet yet formidable revolution has taken shape under the stewardship of India's premier policy think tank, NITI Aayog, reshaping how the country invests in its most valuable resource: its citizens. In a nation where over 65 per cent of the population is below the age of 35, the demographic dividend presents a once-in-a-generation opportunity. But the sheer scale of this young population brings enormous responsibility. The challenge lies in converting youthful energy into a force for economic growth and national development.This is where NITI Aayog has emerged as a visionary catalyst — charting a roadmap not just for today's progress but for tomorrow's prosperity. Over the last decade, NITI Aayog has evolved from a think tank into a reformist engine and an execution partner, known for bold ideas backed by data, collaboration, and human-centred design. It has transformed policy-making from a top-down exercise to a dynamic process of co-creation with states, private players, global institutions, and civil society. Its strength lies not just in planning, but in listening — and turning those insights into action.Education, the bedrock of human capital, has witnessed a complete reimagining under its guidance. Recognising that access alone is not enough, NITI Aayog pushed for quality and equity. The National Education Policy 2020, where it played a pivotal role, ushered in a new era — shifting from rote learning to critical thinking, flexibility, and vocational integration. It emphasised early childhood education, mother-tongue instruction, and seamless transitions between disciplines. Through initiatives like the Atal Innovation Mission, it ensured both accountability and imagination — embedding innovation in over 10,000 Atal Tinkering Labs that now dot the country.Skilling India's youth for the 21st century has been another cornerstone of its mission. From backing the Skill India Mission to ensuring that vocational programmes reach the heart of underserved districts via the Aspirational Districts Programme, NITI Aayog has helped bridge the gap between classroom and career. Under the Skill India Mission, more than 1.5 crore youth have been trained through initiatives that blend technology, industry linkages, and demand-driven curricula. It did not just train for training's sake — it mapped sectoral needs and designed programmes that opened real economic doors for India's rural and urban youth alike. In parallel, it championed a dynamic, inclusive labour market. It supported the rationalisation of 44 central labour laws into four simplified codes — on wages, social security, industrial relations, and occupational safety.These reforms balanced employer flexibility with worker protection, particularly benefiting informal sector workers who make up the majority of India's workforce. By simplifying compliance and encouraging formalisation, the workplace became not only more productive but also more humane.Healthcare, often seen as a cost, was reframed as an investment. NITI Aayog helped architect the shift from reactive treatment to proactive wellness. The flagship Ayushman Bharat scheme, backed and monitored by NITI Aayog, provided over 50 crore Indians with health insurance, while more than 1.5 lakh Health and Wellness Centres took primary care to the



grassroots. Programmes targeted nutrition, maternal and child health, mental well-being, and non-communicable diseases — aiming not just to heal the sick, but to keep people healthy. The COVID-19 pandemic tested the resilience of India's health system like never before. In this crisis, NITI Aayog stood tall — partnering with the Ministry of Health and ICMR to model infection patterns, ensure equitable medical resource allocation, and roll out platforms like eSanjeevani for telemedicine. Its post-pandemic vision emphasised not just recovery, but readiness — pushing for public health management cadres and modern digital health infrastructure. Beyond these domains, NITI Aayog has been a lighthouse for entrepreneurship and innovation. Programmes like Start-Up India, Stand-Up India, and the Atal Innovation Mission created a fertile ecosystem for ideas to flourish.Thousands of start-ups in fintech, edtech, agrotech, healthtech, and clean energy are thriving today because they had policy support, incubation, and mentorship at crucial stages. These are not just businesses; they are job creators and problem solvers, contributing to a resilient and self-reliant India. But perhaps its greatest achievement lies in how it has institutionalised a culture of evidence-based policymaking.By leveraging big data, artificial intelligence, real-time dashboards, and rigorous monitoring frameworks, it ensured policies remain adaptive, accountable, and aligned with ground realities. Whether it was launching India's first SDG Index, guiding states on performance metrics, or using behavioural insights for policy design, NITI Aayog brought scientific thinking to the heart of governance. Its ability to convene and coordinate across ministries and sectors made it more than an advisory body — it became the conscience-keeper of development. It encouraged healthy competition among states through performance-based rankings, worked with civil society to amplify voices from the margins, and engaged global partners to bring the best practices home. India's rising position in the Global Innovation Index and the praise from institutions like the UN, World Bank, and UNESCO reflect the world's recognition of this effort. More than just achieving targets, NITI Aayog has focused on creating systems that are sustainable, inclusive, and future-ready. Its commitment to the Sustainable Development Goals is evident in every initiative — from clean energy transitions to green mobility, from digital public infrastructure to gender equity in workspaces. India's rise as a knowledge economy is no longer a distant dream — it is a work in progress, propelled by policies that see people as the nation's greatest asset.What NITI Aayog has done is elevate the discourse around development, reminding us that true progress is measured not by the tallest buildings or biggest factories, but by the strength, health, and dignity of its people. In doing so, it has become more than a think tank. It has become the pulse of a young, aspiring India — an India that dreams, dares, and does. And at the heart of this story is the quiet confidence that when you invest in people, you build not just a better economy, but a better nation.

# Heavy Floods Sinking New York, New Jersey!



In what could be considered a staggering natural disaster, heavy rains with thunderstorms have caused severe flooding in major U.S. cities like New York and New Jersey. The situation has become so serious that emergency has been declared in some areas. Roads, tunnels, and transport routes are completely underwater, bringing public life to a standstill.In New Jersey, many areas on the Turnpike are flooded. Vehicles are stuck, and people are struggling to move. In some places, cars are floating in water, and traffic is completely blocked. Videos showing people walking through waist-deep water and cars submerged in floods are going viral on social media platforms like Twitter.Because of the nonstop rain, drainage systems and water bodies have overflowed, causing residential areas to flood. Many people are trapped inside their homes. Rescue teams have already started emergency operations to help the affected people.The weather department has warned that rain may continue for the next 48 hours. Officials have asked people not to step out unless absolutely necessary. The situation has created fear and inconvenience among citizens.This incident also highlights the need for better planning and quicker response systems to face such natural disasters in the future. Authorities are now working to speed up relief efforts and ensure public safety.

# CDS Anil Chauhan Says Pak Drones Failed To Do Any Damage During Operation Sindoor


During a workshop on UAV & C-UAS indigenisation in Delhi, Chief of Defence Staff, General Anil Chauhan on Wednesday replied to people who have been asking about damage faced by India during the Operation Sindoor. CDS said Pakistan's droners were unsuccessful and couldn't do any damage to Indian military or civilian infrastructure.Most drones were neutralised using both kinetic and non-kinetic methods, with some recovered nearly intact.The workshop, titled "Indigenisation of critical components currently being imported from foreign OEMs in the areas of UAV & C-UAS," was organised by the Headquarters Integrated Defence Staff and the Centre for Joint Warfare Studies. It took place in Delhi on Wednesday. The focus was on developing capabilities to manage lower airspace threats effectively.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of AllDuring this operation, India reported that Pakistan attempted a drone and missile attack on military targets in northern and western India. However, these efforts were deemed unsuccessful. The need for enhanced capabilities in lower airspace combat was emphasised by Chauhan during his address.Chauhan also discussed India's progress in weaponry and warfighting equipment over time. He noted that warfare has seen both evolutionary and revolutionary changes, transforming battle strategies. Weapons have become smaller, faster, lighter, more efficient, and affordable over the years.He explained how rifles have evolved from being heavy and lengthy to shorter, lighter versions with longer ranges. Similarly, tanks and aircraft have become more affordable while offering better protection and manoeuvrability. These advancements enable night combat capabilities as well.The emphasis on indigenisation reflects India's commitment to reducing dependency on foreign Original Equipment Manufacturers (OEMs) for critical components in UAVs and C-UAS systems. This move aims to strengthen national security by enhancing domestic production capabilities.The workshop served as a platform for discussing strategies to harness lower airspace effectively against emerging threats like drones. By focusing on indigenous development, India seeks to bolster its defence capabilities while ensuring cost-effectiveness in military operations.

# Dallas Puram Atrocities: Telugu Community Must Change?

The Telugu community in the United States has been facing several complaints about overdoing certain activities which is landing in the negative direction with the United States authorities.There's a saying "Too much of anything is bad." Whatever we do in life, we must follow limits and rules. But unfortunately, some of our people tend to go overboard, even when living abroad. In the United States, especially during Trump's leadership, things are stricter than ever.Still, some Indian immigrants behave as if they are back in India, ignoring the laws and culture of the country.Lately, some Telugu people in the US, particularly in cities like Dallas, are drawing attention and criticism. For instance, they are renaming parts of the city informally as "Dallaspuram" and posting videos dancing and behaving recklessly on the streets for social media reels.When locals object, instead of understanding, some react with anger and call it an attack on Indian culture. One recent incident even involved a white American telling a Telugu person, "Go back to India," which went viral online.Why do we go to the US in the first place? Most Indian parents invest lakhs of rupees for their children's future, higher education, H1B visa, green card, and citizenship. But actions like these damage that very goal. Authorities are now reportedly keeping an eye on non-immigrant visa holders and their social media activities. Some may even face legal notices.Even in business, like the growing biryani craze in Dallas, there's nothing wrong with success, but promoting it as "Dallaspuram" can be problematic.Indians in Amer ica must act responsibly, respect local rules and culture, and think before posting online. Careless behavior can threaten their own future and this isn't something to joke about.




# Karnataka Caps Ticket Prices At 200: AP/TS Must Follow?




For a long time, now, there have been several discussions and debates about the kind of ticket pricing that is happening with regard to cinema theatres in Andhra Pradesh and Telangana. The common opinion all around is that film producers are becoming too greedy and going for additional hikes for their films. Neighbouring state, Karnataka was also having atrocious problems when it comes to cinematic pricing, and this primarily came from the fact that the ticket prices were beyond control. There were times when mainstream films, ticket prices in Bengaluru used to even touch ?600 or 700.In this context, the Karnataka government has issued a new order which regulates the ticket pricing model at Cinema theatres.It has been officially confirm by the Karnataka government that cinema ticket prices will now be kept at ?200 at the very maximum. Disorder will be coming to affect in just 15 days from now, and all the subsequent films will have to go with the same pricing model from now on.This is a pretty positive change that has been enforced by the government of Karnataka in order to bring down the atrocious ticket prices.In this context, it can perhaps be noted that it is a matter of time before Andhra Pradesh and Telangana Governments might also consider this decision. This is primarily due to the fact that Telugu audience have also been very vocal when it comes to high ticket prices, and it is only going to help if the prices are regulated by the government itself.But it must be noted that both Telangana and Andhra Pradesh governments are very lenient towards the film industry, and it looks unlikely that ticket price regulations might be enforced in the near future.

# Kaleshwaram Engineer Raid: Shocking Details Inside!



The Congress government in Telangana has been very vocal when it comes to the kind of financial mismanagement that went into the Kaleshwaram project. There have been several discussions about how this is one of the most corrupt projects in Telangana in order to blame KCR.While no concrete evidence has been put up against KCR or his government administration, there have been occasional findings with regard to engineers and officers associated with this project.In this context, the Telangana ACB has found out some significant details regarding the chief engineer associated with this Kaleshwaram project as multiple properties belonging to him, where identified.Searches were conducted at the house of above Accused Officer and 11 other places which belong to him and his relatives.During the searches several properties including one Villa at Kondapur, one flat in Bnajara hills, One flat in Yousuf guda, One flat in Begumpet, One flat in Kokapet, One Commercial building in Karim nagar, one commercial building at Hyderabad.One apartment in Kodad, One solar power project of 2KW in Zaheerabad, One apartment under construction at Wara ngal, 11 acres of agricultural land, 4 residential prime open plots in Hyderabad, 6500 sg. Yards land in Mo kila.Three four wheelers including a Mercedes Benz car, Gold ornaments and Bank depo sits were unearthed. The searches revealed that the above Accused Officer had acquired these movable & immovable properties by abusing his official position.The searches are still going on. The market value is expected to be much higher than the official value. The Accused officer is arrested and being sent to judicial remand. Further investigation is in progress.







## విజయానందంలో ఉన్న ఇంగ్లండ్‌కు బిగ్ షాక్.. ఐసీసీ కఠిన చర్యలు!




భారత్‌తో లార్డ్స్ టెస్ట్‌లో అద్భుత విజయాన్నందుకున్న ఇంగ్లండ్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) షాకిచ్చింది. లార్డ్స్ టెస్ట్‌లో స్లో ఓవర్ రేట్‌కు కారణమైన ఇంగ్లండ్ జట్టుపై కఠిన చర్యలు తీసుకుంది. నిబంధనల ప్రకారం డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో కోత విధించడంతో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లకు జరిమానా విధిస్తూ చర్యలు తీసుకుంది.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ నిర్ణీత సమయం కన్నా రెండు ఓవర్లు తక్కువగా వేసింది. దాంతో మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకున్నారు.ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.22 ప్రకారం.. నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయని జట్టు ఆటగాళ్లకు వారి మ్యాచ్ ఫీజులో ఓవర్‌కు 5 శాతం చొప్పున జరిమానా విధిస్తారు. ఇంగ్లండ్ ఆటగాళ్లు రెండు ఓవర్లు తక్కువగా వేయడంతో 10 శాతం కోత విధిస్తూ జరిమానా విధించారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ప్లేయింగ్ కండిషన్స్ ఆర్టికల్ 16.11.2 ప్రకారం.. స్లో ఓవర్‌రేట్ కారణమైన జట్టుకు ఒక్క ఓవర్‌కు ఒక డబ్ల్యూటీసీ పాయింట్‌ను తగ్గిస్తారు. ఇంగ్లండ్ రెండు ఓవర్లు తక్కువగా వేయడంతో రెండు పాయింట్లు కోత విధించారు. తమ తప్పిదాలను బెన్ స్టోక్స్ అంగీకరించడంతో తదుపరి విచారణ లేకుండా చర్యలు తీసుకున్నారు. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయపడటం.. ఇంగ్లండ్ కొంపముంచింది. పేసర్లే ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయడంతో సమయం వృథా అయ్యింది.పాయింట్ల కోతతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబులో ఇంగ్లండ్ రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. ఈ సైకిల్‌లో మూడు మ్యాచ్‌లకు మూడు గెలిచిన ఆసీస్ అగ్రస్థానంలో ఉండగా.. ఒక విజయంతో శ్రీలంక రెండో స్థానంలో ఉంది. మూడింటిలో రెండు గెలిచిన ఇంగ్లండ్ మూడో స్థానంలో ఉండగా.. ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిచిన భారత్ నాలుగో స్థానానికి పడిపోయింది. ఈ సైకిల్ పూర్తయ్యేలోపు అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ మ్యాచ్ ఆడుతాయి. డబ్ల్యూటీసీ 2025 విజేతగా సౌతాఫ్రికా నిలిచింది. ఫైనల్లో ఆసీస్‌ను ఓడించింది. భారత్, ఇంగ్లండ్ మధ్య మాంచెస్టర్ వేదికగా జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.

## ద్రవిడ్ కొడుకు అన్‌సోల్డ్.. ఆర్‌సీబీ ప్లేయర్‌కు రికార్డ్ ధర!





కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పెద్ద కొడుకు సమత్ ద్రవిడ్‌కు చుక్కెదురైంది. మంగళవారం జరిగిన ఈ వేలంలో ఆల్‌రౌండర్ అయిన సమిత్ ద్రవిడ్‌ను తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ముందుకు రాలేదు. దాంతో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. గతేడాది ఈ టోర్నీలో భాగమైన సమత్ ద్రవిడ్‌కు ఈ సారి మాత్రం తీవ్ర నిరాశే ఎదురైంది. సమిత్ ద్రవిడ్ ప్రస్తుతం కర్ణాటక తరఫున జూనియర్ క్రికెట్ ఆడుతున్నాడు. గతేడాది ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై జరిగిన అండర్ 19 సిరీస్‌కు సమిత్ ద్రవిడ్ ఎంపికయ్యాడు. కానీ సిరీస్ ప్రారంభానికి ముందు గాయపడటంతో ఈ సిరీస్ ఆడలేకపోయాడు.19 ఏళ్ల వయసు ధాటనుండటంతో సమిత్ ద్రవిడ్‌కు 2026లో జరిగే అండర్ 19 ప్రపంచకప్ ఆడలేని పరిస్థితి నెలకొంది. గత ఎడిషన్‌లో మైసూర్ వారియర్స్‌కు ప్రాతినిథ్యం వహించిన సమిత్ దారుణంగా విఫలమయ్యాడు. సీజన్ మొత్తం 82 పరుగులే చేశాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. దాంతో ఆ జట్టు అతన్ని వదిలేయగా.. వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. 19 ఏళ్ల సమిత్.. కర్ణాటక తరఫున ఇంకా దేశవాళీ క్రికెట్ ఆడలేదు.మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో ఆర్‌సీబీ స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ అత్యధిక ధర పలికాడు. అతన్ని రూ.13.20 లక్షల భారీ ధరకు హుబ్లీ టైగర్స్ కొనుగోలు చేసింది. వెటరన్ బ్యాటర్ మనీష్ పాండే రూ. 12.20 లక్షలకు మైసూర్ వారియర్స్ కొనుగోలు చేయగా.. అభినవ్ మనోహర్‌ను రూ. 12.20 లక్షలకు హుబ్లీ టైగర్స్ తీసుకుంది. శ్రేయస్ గోపాల్‌ను రూ.8.60 లక్షలకు మంగళూరు డ్రాగన్స్ కొనుగోలు చేసింది.ఢిల్లీ ప్రీమియర్ లీగ్(డీపీఎల్) రెండో సీజన్ వేలంలో టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయులు కూడా పాల్గొన్నారు. పెద్దకొడుకు ఆర్యవీర్‌ను సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ రూ. 8 లక్షలకు తీసుకోగా.. చిన్నోడు వేదాంత్ అన్‌సోల్డ్‌గా నిలిచాడు. కోహ్లీ అన్న కొడుకు ఆర్యవీర్ కోహ్లీ సూపర్ స్టార్జ్ జట్టు రూ. 1 లక్ష రూపాయలకు కొనుగోలు చేసింది. లెగ్ స్పిన్నర్ అయిన ఆర్యవీర్ ఢిల్లీ తరఫున ఏజ్ క్రికెట్ ఆడుతున్నాడు.

# సితార లక్ మాస్ రాజాకు కలిసి వచ్చేనా...!



రవితేజ మళ్లీ వరుస ఫ్లాప్స్‌తో సతమతం అవుతున్నాడు. తీవ్రమైన ఒడిదొడుకుల మధ్య ఉన్న సమయంలో వచ్చిన క్రాక్ మూవీ రవితేజను నిలబెట్టింది. ఆ తర్వాత ధమాకా సినిమా దాదాపుగా వంద కోట్ల వసూళ్లు సాధించడంతో రవితేజ ఫుల్ ఫామ్‌లోకి వచ్చాడని అంతా అనుకున్నారు. కానీ రవితేజ ధమాకా సినిమా హిట్ తర్వాత ఇప్పటి వరకు మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకోలేక పోయాడు. రవితేజ పనైపోయిందంటూ మరోసారి ఆయన యాంటీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇలా నెగటివ్ ప్రచారం జరిగిన ప్రతిసారి రవితేజకి లక్ కలిసి వచ్చి హిట్ పడ్డ సందర్భాలు ఉన్నాయి. అందుకే ప్రస్తుతం ఆయన చేస్తున్న మాస్ జాతర సినిమాపై అంచనాలు ఉన్నాయి.సామజవరగమన రచయిత భాను భోగవరపు దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లో నాగ వంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నుంచి సినిమా వస్తుంది అంటే మినిమం గ్యారెంటీ అనే నమ్మకం ఉంది. నిర్మాత నాగవంశీతో పాటు, అండర్ గ్రౌండ్‌లో చాలా మంది కథ విన్న తర్వాత, చాలా మార్పులు జరిగిన తర్వాత సినిమా పట్టాలెక్కుతోంది. ఈ క్రమంలో త్రివిక్రమ్ నుంచి కూడా సినిమా కథకు ఓకే రావాల్సి ఉంటుంది. ఆయన చేతిలో పడ్డప్పుడు తనవంతు ఇన్‌పుట్స్ ఇస్తాడని అంటారు. ఆయన ఫ్యామిలీ కూడా ఈ సినిమా నిర్మాణంలో ఉంది. కనుక ఆయన బాధ్యతాయుతంగా స్క్రిప్ట్‌లో సూచనలు చేస్తాడట.'మాస్ జాతర' విషయంలో కూడా సితార సినిమాలు అన్నింటికి జరిగిన విధంగానే స్క్రిప్ట్ వర్క్ మొదలుకుని షూటింగ్ వరకు త్రివిక్రమ్ సూచనలు అందుతున్నాయని టాక్ వినిపిస్తుంది. ఆ విషయంలో నిజం ఎంత ఉందో తెలియదు కానీ, ఇన్ సైడ్ టాక్ ప్రకారం మాస్ జాతర సినిమా పట్ల రవితేజ చాలా నమ్మకంతో ఉన్నాడు. పక్కా కమర్షియల్ ధమాకా మూవీగా మాస్ జాతర ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. రవితేజతో ఈ సినిమాలో శ్రీలీల నటించింది. వీరిద్దరి కాంబోలో వచ్చిన ధమాకా సినిమా హిట్ కావడంతో వీరిద్దరినీ హిట్ పెయిర్‌గా ప్రేక్షకులు భావిస్తున్నారు. దాంతో మాస్ జాతర సినిమాకు అది కలిసి వచ్చే అంశం అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలు ఎక్కువగా విజయాన్ని సొంతం చేసుకుంటున్న కారణంగా వారిని లక్కీ సంస్థగా పిలుస్తున్నారు. సితార వారి లక్ కలిసి వస్తే రవితేజకు మాస్ జాతర సినిమా హిట్ కావడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మాస్ జాతర సినిమాలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు. ఇప్పటి వరకు ఏ తెలుగు పెద్ద హీరో ఇలా రైల్వే పోలీస్ పాత్రలో కనిపించలేదు. కనుక కథ చాలా కొత్తగా ఉంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే వచ్చిన టీజర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. వచ్చే నెల 27న వినాయక చవితి సందర్భంగా మాస్ జాతర ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రవితేజ వరుస ఫ్లాప్స్‌కు ఈ జాతర బ్రేక్ వేసేనా చూడాలి.



## చరణ్ – నీల్.. నిజమెంత?

రామ్ చరణ్ ప్రస్తుతం రెండు ప్రాజెక్ట్స్‌ను లైన్ లో పెట్టాడు. ఇప్పటికే బుచ్చిబాబు సానాతో చేస్తున్న పాన్ ఇండియా సినిమా “పెద్ది” షూటింగ్ ఈ ఏడాది చివర్లో పూర్తి చేయాలని చూస్తున్నాడు. ఈ సినిమా తర్వాత రామ్ చరణ్ వీలైనంత త్వరగా తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలనుకుంటున్నాడు. అయితే అదే సమయంలో సుకుమార్‌తో మరో భారీ సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే పెద్ది సినిమా తర్వాత ఒక ప్రాజెక్ట్ పూర్తిచేసి ఆ తర్వాతే సుకుమార్ సినిమా సెట్స్ పైకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు.ఇలాంటి పరిస్థితుల్లో రామ్ చరణ్ తన తదుపరి సినిమా కోసం పలు దర్శకులతో చర్చలు జరుపుతున్నాడు. అయితే ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్ట్‌కీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. కథను మాత్రమే కాదు, టైమ్ లైన్, బిజినెస్ హైప్ అన్నిటినీ బట్టి నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నాడు. అయితే ఇటీవల మీడియా, వెబ్ పోర్టల్స్ లో చరణ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌పై వార్తలు బాగా వైరల్ అవుతున్నాయి.కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో రామ్ చరణ్ సినిమా ఖరారైందని, త్వరలోనే ప్రారంభమవుతుందని ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తల్లో ఎటువంటి నిజం లేదని తెలుస్తోంది. రామ్ చరణ్, ప్రశాంత్ నీల్ కలిసి సినిమా చేయాలనే ఉద్దేశం ఉన్నా, ప్రస్తుతానికి అది ఎలాంటి స్థాయిలోనూ ఫిక్స్ కాలేదట. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో చేస్తున్న “డ్రాగన్” సినిమాపైనే పూర్తి దృష్టి పెట్టాడు.ఈ సినిమా 2026 జూన్‌లో విడుదల కానుంది. ఆ తర్వాత సలార్ 2 చిత్రాన్ని ప్రభాస్‌తో, తర్వాత కేజీఎఫ్ 3ని యశ్‌తో చేయాల్సి ఉంది. రెండు సినిమాలూ ముందే ప్రకటించబడిన ప్రాజెక్ట్స్ కావడంతో ప్రశాంత్ ప్రస్తుతం కొత్త సినిమా అనేవిధంగా ఎలాంటి చర్చలు చేపట్టడం లేదు. ప్రభాస్ లేదా యశ్ ఎవరు ముందుగా డేట్స్ ఇస్తారో దాన్ని బట్టి తర్వాతి ప్రాజెక్ట్‌కి లైన్ క్లియర్ అవుతుంది.దాంతో ప్రశాంత్ నీల్ రామ్ చరణ్‌కి కథ చెప్పినట్టు, లేదా చర్చలు ముందడుగు వేశాయన్న వార్తలు పూర్తిగా తప్పుడు వార్తలే. నిజానికి చరణ్ ఇప్పటికీ తన తదుపరి సినిమాకి కచ్చితమైన దర్శకుడిని ఫైనల్ చేయలేదు. బిజినెస్ పరంగా, కథ పరంగా పర్ఫెక్ట్ ఐడియా వచ్చే వరకు వేచిచూస్తున్నాడు. మొత్తంగా చూస్తే, రామ్ చరణ్ – ప్రశాంత్ నీల్ కాంబో గురించి వస్తున్న వార్తలు అభిమానుల ఆశను కలిగించినా, ప్రస్తుతానికి వాటికి ఎటువంటి ఆధారాలు లేవు. మరి రామ్ చరణ్ సుకుమార్ సినిమా కంటే ముందు ఏ దర్శకుడిని ఫైనల్ చేస్తాడో చూడాలి.

## వీరమల్లు సీక్వెల్ షురూ- షూటింగ్ ఎంత వరకు జరిగిందంటే?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరో 10 రోజుల్లో హరి హర వీర మల్లు సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 24న రిలీజ్ కానుంది. దాదాపు మూడేళ్ల తర్వాత పవన్ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారు. అయితే ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది.స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ టైటిల్ తో రానున్న తొలి భాగంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే క్రమంలో అభిమానులు రెండో పార్ట్ పై కూడా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే హీరోయిన్ నిధి అగర్వాల్ రెండో భాగంపై ఇటీవలే అప్డేట్ ఇచ్చారు. దీంతో అభిమానుల్లో ఓ క్లారిటీ వచ్చింది.అయితే రెండో భాగం షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైందట. 20 నిమిషాల స్క్రీన్ టైమ్ చిత్రీకరణ పూర్తైందట. అలాగే ఇంకా చాలా భాగం షూట్ చేయాల్సి ఉందని చెప్పారు. దీంతో తొలి పార్ట్ ఫలితం ఎలా ఉన్నా, రెండో భాగం కూడా కచ్చితంగా వస్తుందనన్న నమ్మకం ఫ్యాన్స్ లో కలిగింది. ఇక పలుమార్లు వాయిదా పడినా, ఎట్టకేలకు తొలి భాగం షూటింగ్ పూర్తి చేసిన పవన్, సీక్వెల్ కు ఎన్ని రోజులు డేట్స్ కేటాయిస్తారోనని ఆసక్తి నెలకొంది.చాలా కాలం తర్వాత పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయి యాక్షన్ అవతార్ లో కనిపించనుండడం అభిమానులకు ఇది ఫుల్ మీల్స్ సినిమా కానుంది. ఇందులో యాక్షన్ సీన్స్ కు ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారని తెలుస్తోంది. అలాగే నెగెటివ్ రోల్ లో బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ కనిపించనున్నారు. క్లైమాక్స్ లో ఆయనతో పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్ ఉంటాయట. ఈ సన్నివేశానికి థియేటర్లు దద్దరిల్లాల్సిందేనట.కాగా, బ్యూటీఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్ యువ రాణి పాత్రలో కనిపించనున్నారు. సీనియర్ నటులు తనికెళ్ళ భరణి, నాజర్, సత్యరాజ్, దిలీప్ తహిల్, తదితరులు ఆయా పాత్రల్లో కనిపించనున్నారు. జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. కీరవాణి మ్యూజిక్ అందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM